BHARATH SAMACHAR DIGITAL

29, అక్టోబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

# కోతుల బెడద నుంచి తప్పించండి సార్లు



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: వెల్దుర్తి మండలంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవుతుంది. గత సంవత్సర కాలంగా కోతుల దండు గ్రామంపై దండయాత్ర చేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి చొరబడి దొరికిన వస్తువులను ఎత్తుకెళ్తున్నాయని, పిల్లలు ఆరు బయట ఆడుకోవాలంటే భయభ్రాంతులకు గురికావాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది కోతుల దండు గ్రామంపై దండయాత్ర చేస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పైకప్పులు తొలగిస్తున్నాయని, ఇళ్లలోని వస్తువులు ఎత్తుకెళ్తున్నాయని బయట నడుచుకుంటూ వెళ్లే వారిపై దాడులు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కోతులను బంధించి ఇతర ప్రాంతాలకు తరలించాలని కోరుతున్నారు.

మరిన్ని కథనాలు:

మెదక్ అభివృద్ధికి అధికారుల సమన్వయం అవసరం: ఎమ్మెల్యే

© 2025 Bharath Samachar